దేశ అమ్ములపొదిలో అధునాతన అస్త్రాలు.. క్షిపణులు

రక్షణ రంగం

క్షిపణి వ్యవస్థ

- క్షిపణులను భారతదేశంలో వేదకాలం నుంచి ఉపయోగిస్తున్నారు.
- ఇతిహాసాలైన మహాభారతం, రామాయణాల్లో జరిగిన యుద్ధాల్లో 'అస్త్రాలు' ఉపయోగించేవారు.
- ఆ అస్త్రాలను అప్పుడు క్షిపణులుగా భావించే వారు, మంత్రాలతో నియంత్రించేవారు.
- అస్త్రాలను 'అతీంద్రియ ఆయుధం' అనేవారు.
- పురాతన కాలంలోని అస్త్రాలకు నేటి రూపమే 'క్షిపణి'
- ప్రస్తుత క్షిపణులను మిషన్ కంట్రోల్ సాఫ్ట్‌వేర్‌తో నియంత్రిస్తున్నారు
- క్షిపణులు సిగ్నల్ వ్యవస్థతో పని చేస్తాయి
- క్షిపణి ప్రస్తుతం 'న్యూటన్ మూడో గమన నియమం' పై ఆధారపడి పనిచేస్తున్నది.

చర్య = ప్రతిచర్య

- అణ్వస్త్రాన్ని లేదా సంప్రదాయ పేలుడు పదార్థాన్ని సుదూర శత్రు స్థావరాలపై ప్రయోగించే మార్గదర్శక రాకెట్ వ్యవస్థను క్షిపణి అంటారు.
- క్షిపణిలో అమర్చిన పేలుడు పదార్థాన్ని వార్‌హెడ్ అంటారు.
- వార్‌హెడ్‌గా అణుబాంబు, హైడ్రోజన్ బాంబు, జీవరసాయన పదార్థాలను ఉపయోగించవచ్చు.
- క్షిపణిలో సాధారణంగా రాకెట్, గైడెడ్ వ్యవస్థ, అణ్వస్త్రం / విస్ఫోటక పదార్థం ఉంటాయి.

ప్రపంచంలో తొలి రాకెట్

- బ్రిటిష్ వారితో చేసిన యుద్ధంలో మొదటిసారి 1792లో టిప్పుసుల్తాన్, అతని సైన్యం వేలాది రాకెట్‌లను ఉపయోగించి బ్రిటిష్ సైన్యాన్ని ఓడించినంత పనిచేశారు.
- ఈ యుద్ధాన్ని శ్రీరంగపట్నం యుద్ధం అంటారు.
- ఈ రాకెట్లు గన్ పౌడర్‌తో కూడిన వెదురు లేదా స్టీల్‌తో తయారుచేసిన ఈటెలను ఒక చిన్న ఇనుపరాడ్‌లోని రంధ్రంలో మండించి శత్రు సైన్యంపై విడిచిపెడతారు.
- స్థూపాకారంలో ఇనుప గొట్టాల్లా తయారుచేసి, వాటిలో పేలుడు పదార్థాలు నింపి గరిష్ఠంగా 2. కి.మీ.ల లక్ష్యాన్ని ఛేదించేలా వీటిని రూపొందించారు.
- టిప్పుసుల్తాన్ తన సామ్రాజ్యంలో 4 చోట్ల రాకెట్ల తయారీకి ప్రయోగశాలలు ఏర్పాటు చేశారు.



- ప్రయోగశాలలకు 'తారామండల్ పేటలు' అని పేరు పెట్టారు.
- ప్రయోగశాలల్లో రాకెట్ టెక్నాలజీపై పరిశోధన, ఉత్పత్తి జరిగేది.
- ఇక్కడ తయారైన వాటిని ఎడ్లబండ్లకు ఏటవాలుగా కట్టి ఒకేసారి 12 రాకెట్లను ప్రయోగించేలా సిద్ధం చేసేవారు
- కొన్ని రాకెట్ల ప్రయోగం కోసం 5,000 మందికి ప్రత్యేకంగా శిక్షణ ఇప్పించి 'రాకెట్ ఆర్టిలరీ బ్రిగేడ్'ను ఏర్పాటు చేశారు.
- 1799లో శ్రీరంగ పట్నాన్ని స్వాధీనం చేసుకున్న తర్వాత ఆంగ్లేయులు టిప్పుసుల్తాన్ ఆయుధాగారానికి వెళ్లగా అక్కడ 600 రాకెట్ లాంచర్లు, 700 సిద్ధంగా ఉన్న రాకెట్లు, 9000 ఖాళీ రాకెట్లు దొరికాయి.
- వీటి స్ఫూర్తిగా ఆంగ్లేయులు 1800 సంవత్సరంలో ఆధునిక రాకెట్లు తయారు చేశారు.
- 1851లో వాటర్ లూ యుద్ధంలో ఫ్రాన్స్ వీరుడు నెపోలియన్ బోనా పార్టీపై బ్రిటన్ ప్రయోగించి ఓడించింది.

ఆధునిక యుగంలో క్షిపణులు

- రెండో ప్రపంచ యుద్ధ సమయంలో జర్మనీ మొదటగా క్షిపణులను అభివృద్ధి చేసింది
- జర్మనీ అభివృద్ధి చేసిన ఈ క్షిపణులను వి1, వి2 గా పిలిచేవారు
- వి1, వి2 క్షిపణులను డూడల్ బాంబ్స్, ఫ్లయింగ్ బాంబ్స్, బజ్ బాంబ్స్ అని పిలిచేవారు
- ఈ క్షిపణులను 1944లో జర్మనీ ఇంగ్లండ్‌పై ప్రయోగించింది.
- వీటి ప్రభావంతో సుమారు 9,000 మంది మరణించారు.
- V అంటే VERGELTUNGS WAFFE
- వి2 ప్రపంచంలో మొదటి దీర్ఘశ్రేణి గైడెడ్ బాలిస్టిక్ క్షిపణి
- వి2 లక్ష్యం – 320 కి.మీ.లు
- వీటిలో ద్రవీకృత ఆక్సిజన్‌ను ఇంధనంగా ఉపయోగిస్తారు.
- వి1 అనేది క్రూయిజ్ క్షిపణి
- రెండో ప్రపంచ యుద్ధం తర్వాత చాలా దేశాలు క్షిపణులను అభివృద్ధి చేసుకున్నాయి.

భారతదేశంలో క్షిపణుల అభివృద్ధి

- భారత్ క్షిపణుల అభివృద్ధికి సంబంధించి చాలా ముందంజలో ఉండేది. కానీ బ్రిటిష్ పరిపాలన వల్ల వనరుల లేమి, పరిశోధనా వాతావరణం లేకపోవడం, సామర్థ్యాలను కోల్పోవడం వల్ల ఆలస్యమైంది.
- 1970ల్లో క్షిపణుల అభివృద్ధికి భారత్ రెండు ప్రాజెక్టులను ప్రారంభించింది. అవి..
  1. ప్రాజెక్ట్ వాలియంట్ 2. ప్రాజెక్ట్ డెవిల్
- 1972లో మధ్యశ్రేణి 'ఉపరితలం నుంచి ఉపరితలాని'కి ప్రయోగించే క్షిపణుల తయారీ, అభివృద్ధి కోసం 'ప్రాజెక్ట్ డెవిల్' ను ప్రారంభించారు.
- 1972లో ఖండాంతర బాలిస్టిక్ క్షిపణుల తయారీ, అభివృద్ధి కోసం 'ప్రాజెక్ట్ వాలియంట్'ను ప్రారంభించారు
- ప్రాజెక్ట్ వాలియంట్‌ను 1974లో, ప్రాజెక్ట్ డెవిల్‌ను 1980లో నిలిపివేశారు.
- ఈ రెండు ప్రాజెక్ట్‌లు పృథ్వీ క్షిపణి అభివృద్ధికి మార్గనిర్దేశం చేశాయి.
- ప్రాజెక్ట్ డెవిల్ కంటే ముందు డీఆర్‌డీవో తొలిసారి 1962లో ఉపరితలం నుంచి గగనతలానికి ప్రయోగించే క్షిపణుల అభివృద్ధికి ప్రాజెక్ట్ ఇండిగోను ప్రారంభించింది
- IGMDP – సమీకృత మార్గదర్శక క్షిపణి అభివృద్ధి కార్యక్రమం (Integrated Guided Missile Development Programme)
- ప్రారంభం – 1982 –83 ప్రభుత్వ అనుమతి – 1983, జూలై 26
- నాటి ప్రధానమంత్రి – ఇందిరాగాంధీ
- నాటి రక్షణమంత్రి – ఆర్ వెంట్రామన్
- ఈ కార్యక్రమాన్ని ప్రతిపాదించింది – డా. ఏపీజే అబ్దుల్ కలాం
- ఐజీఎండీపీ కార్యక్రమానికి చైర్మన్‌గా డా. ఏపీజే అబ్దుల్‌కలాం, సభ్యులుగా డీఆర్‌డీవో కి చెందినవారు, భారతీయ సైనికదళం, భారతీయ నావికాదళం, భారతీయ వైమానిక దళానికి చెందిన వారు ఉండేవారు.
- ఇది రక్షణ శాఖ పరిధిలోని కార్యక్రమం
- దీనికి అప్పట్లో సుమారు రూ.830 కోట్ల బడ్జెట్ కేటాయించారు.
- డా. ఏపీజే అబ్దుల్‌కలాం నాడు డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ల్యాబొరేటరీకి డైరెక్టర్‌గా ఉన్నారు.
- ఆయన అప్పటికే ఇస్రో ఎస్ఎల్‌వీ–3 రాకెట్ ప్రయోగ కార్యక్రమానికి డైరెక్టర్‌గా పనిచేశారు
- GMDP లో 5 ప్రాజెక్టులు అభివృద్ధి చేశారు
  1. ఉపరితలం నుంచి ఉపరితలానికి ప్రయోగించే హ్రస్వశ్రేణి బాలిస్టిక్ క్షిపణి – పృథ్వీ
  2. ఉపరితలం నుంచి ఉపరితలానికి ప్రయోగించే మధ్యంతర శ్రేణి బాలిస్టిక్ క్షిపణి – అగ్ని
  3. ఉపరితలం నుంచి గగనతలానికి ప్రయోగించే హ్రస్వశ్రేణి కిందిస్థాయి క్షిపణి – త్రిశూల్
  4. ఉపరితలం నుంచి గగనతలానికి ప్రయోగించే మధ్యశ్రేణి క్షిపణి – ఆకాశ్
  5. ట్యాంక్ విధ్వంసక మూడోతరం క్షిపణి – నాగ్
- ప్రారంభంలో అగ్నిక్షిపణిని సాంకేతిక ప్రదర్శన ప్రాజెక్ట్‌గా ఉండేది. తర్వాత దీన్ని బాలిస్టిక్ క్షిపణిగా అప్‌గ్రేడ్ చేశారు.
- డా. ఏపీజే అబ్దుల్ కలాం అగ్ని, పృథ్వీ క్షిపణుల అభివృద్ధి కార్యాచరణలో కీలకపాత్ర పోషించారు
- ఆయన్ని మిసైల్ మ్యాన్ ఆఫ్ ఇండియా అని అంటారు.
- 2015, జూలై 27న షిల్లాంగ్‌లోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ (ఐఐఎం)లో ఉపన్యాసం ఇస్తుండగా గుండెపోటుతో మరణించారు.
- అబ్దుల్‌కలాం ఆత్మకథ – వింగ్స్ ఆఫ్ ఫైర్. దీన్ని కలాం, అరుణ్ తివారీలు రచించగా 1999లో ప్రచురించారు.
- ఐజీఎండీపీ కార్యక్రమాన్ని భారతదేశం స్వీయ ఆధారంగా క్షిపణుల తయారీ సాంకేతికతను సాధించడంతో 2008, జనవరి 8 న విజయవంతంగా ముగించారు.
- ఐజీఎండీపీను డీఆర్‌డీవో, ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ బోర్డులు సంయుక్తంగా నిర్వహించాయి
- దేశంలో స్వదేశీ పరిజ్ఞానంతో అభివృద్ధి చేసిన మొదటి క్షిపణి – పృథ్వీ
- పృథ్వీ క్షిపణిని 1988లో శ్రీహరికోటలోని షార్ కేంద్రం నుంచి విజయవంతంగా తొలిసారి పరీక్షించారు.

క్షిపణుల వర్గీకరణ

- క్షిపణులను సాధారణంగా కింది వాటిని ఆధారంగా చేసుకొని వర్గీకరిస్తారు
  1. రకం (Type)
  2. ప్రయోగ విధానం (Launch Mode)
  3. వ్యాప్తి (Range)
  4. చోదక శక్తి (Propulsion)
  5. వార్‌హెడ్ (WarHead)
  6. మార్గదర్శక వ్యవస్థ (Guiding System)

1. క్షిపణులు – రకాలు

- క్షిపణులు సాధారణంగా రెండు రకాలు
  ఎ. బాలిస్టిక్ క్షిపణి
  బి. క్రూయిజ్ క్షిపణి
- ఎ. బాలిస్టిక్ క్షిపణి – దీన్ని ఒక బాణంతో పోల్చవచ్చు. ప్రయోగించినప్పుడు బలాన్ని తొలిదశలో అందిస్తారు. ఇది భూ గురుత్వాకర్షణకు అనుగుణంగా ప్రయాణించి లక్ష్య ప్రదేశాన్ని చేరుతుంది. తొలిదశలో నిర్ణీత ఎత్తువరకు ప్రయాణించి రాకెట్ నుంచి వార్‌హెడ్ విడిపోయి కొంతదూరంలో పడిపోతుంది. బాలిస్టిక్ క్షిపణులను స్థిర ప్రదేశం, కదిలే ప్రదేశం, నడిచే వాహనాలు, విమానాలు, నౌకలు, జలాంతర్గాముల నుంచి ప్రయోగించవచ్చు.
- బి. బాలిస్టిక్ క్షిపణులు – రకాలు
  1. గగనతలం నుంచి ప్రయోగించే బాలిస్టిక్ క్షిపణులు

ఉదా : హై విర్గో (అమెరికా)
కేహెచ్ –47 M2 కింజావ్ (రష్యా)
డీఎఫ్–21, డీఎఫ్ –17 (చైనా)
స్పారో (ఇజ్రాయెల్)

- భారతదేశానికి ఈ రకమైన క్షిపణిలో భాగంగా మొదటి క్షిపణి రుద్రం–2 (Rudram-2)
- 2021లో హైదరాబాద్‌లోని డీఆర్‌డీఓకి చెందిన డా. ఏపీజే అబ్దుల్ కలాం మిసైల్ కాంప్లెక్స్‌లో ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడి సందర్శన సందర్భంగా రుద్రం–2ను ప్రదర్శించారు.
- రుద్రం సిరీస్ క్షిపణులు 'కొత్త తరం యాంటీ రేడియేషన్ క్షిపణులు'
- రుద్రం అంటే 'బాధలు తొలగించేవాడు' (remover of sorrows) అని అర్థం.

2. వ్యూహాత్మక బాలిస్టిక్ క్షిపణులు (Tactical Ballastic Missile)

- ఈ క్షిపణులు 150 కి.మీ.ల నుంచి 300 కి.మి. పరిధి కలిగి ఉంటాయి.
- ఇవి హ్రస్వశ్రేణి క్షిపణులు

ఉదాహరణ :

- భారతదేశం – శౌర్య, ప్రహార్, ప్రగతి, ప్రనాశ్, ప్రళయ్.
- పాకిస్థాన్ – ఘజ్నవి, అబ్దాలీ/హతాఫ్–2, హతాఫ్–1, హతాఫ్– 1ఎ, 1బి, నాజర్/హతాఫ్ –9
- చైనా – WS-1, WS-2/WS-3

3. థియేటర్ బాలిస్టిక్ క్షిపణి (Theatre Ballastic Missile)

- వీటి పరిధి – 300 కి.మీ ల నుంచి 3500 కి.మి.లు
- వీటిని 'ఇన్–థియేటర్'లను లక్ష్యంగా చేసుకొని ప్రయోగిస్తారు

ఉదాహరణ :

భారతదేశం : అగ్ని –1, కె–15, ప్రహార్, ప్రగతి, ప్రళయ్, పృథ్వీ–1, పృథ్వీ–2, పృథ్వీ–3, శౌర్య, అగ్ని–2

చైనా : డీఎఫ్–17, డీఎఫ్–21, డీఎఫ్–16, బీ–611, బీపీ–12/ఎ (డీఎఫ్ అంటే డాంగ్‌ఫెంగ్)

- పాకిస్థాన్ – అబ్దాలీ, ఘజ్నవీ, హతాఫ్, షహీన్, ఘోరీ..

4. హ్రస్వశ్రేణి బాలిస్టిక్ క్షిపణి (short - range ballistic Missile)

- వీటి పరిధి 1000 కి.మి.ల లోపు ఉంటుంది
- వీటిని ఎక్కువగా థియేటర్ బాలిస్టిక్ మిసైల్‌గా ఉపయోగిస్తారు

ఉదా.

- భారతదేశం – అగ్ని –1, కె–15, ప్రహార్, ప్రగతి, ప్రళయ్, పృథ్వీ–1, పృథ్వీ–2, పృథ్వీ–3, శౌర్య
- **చైనా** : డీఎఫ్–17, డీఎఫ్–21, డీఎఫ్–16, బీ–611, బీపీ–12/ఎ
- పాకిస్థాన్ – అబ్దాలీ, ఘజ్నవీ, హతాఫ్, షహీన్, ఘోరీ.

తాన్న రవి
ఫ్యాకల్టీ
ఏకేఆర్ స్టడీసర్కిల్
వికారాబాద్
91107 62187

విద్య, ఉద్యోగ సమాచారం

ఇంజినీర్లు

న్యూఢిల్లీలోని హిందుస్థాన్ ఉర్వరక్ అండ్ రసాయన్ లిమిటెడ్‌లో కాంట్రాక్ట్/రెగ్యులర్ ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- మొత్తం సబ్జెక్టుల సంఖ్య: 80
- పోస్టులు: మేనేజర్, ఇంజినీర్, ఆఫీసర్, అసిస్టెంట్ మేనేజర్ తదితరాలు
- దరఖాస్తు: ఆన్‌లైన్‌లో
- చివరితేదీ: మే 20
- వెబ్‌సైట్: https://jobs.hurl.net.in

ఇఫ్లూలో..

హైదరాబాద్‌లోని ఇంగ్లిష్ అండ్ ఫారిన్ లాంగ్వేజెస్ యూనివర్సిటీ (ఇఫ్లూ)లో పీజీ సర్టిఫికెట్ కోర్సులో ప్రవేశానికి ప్రకటన విడుదలైంది.

- కోర్సు: పోస్ట్ గ్రాడ్యుయేట్ సర్టిఫికెట్ ఇన్ టీచింగ్ ఆఫ్ ఇంగ్లిష్ (పీజీసీటీఈ)
- కోర్సు కాలవ్యవధి: ఏడాది
- దరఖాస్తు: ఆఫ్‌లైన్‌లో
- చివరితేదీ: మే 10
- వెబ్‌సైట్: https://www.efluniversity.ac.in

సీఎంఎస్ఎస్‌లో..

న్యూఢిల్లీలోని సెంట్రల్ మెడికల్ సర్వీసెస్ సొసైటీ (సీఎంఎస్ఎస్)లో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- మొత్తం ఖాళీలు: 15
- దరఖాస్తు: వెబ్‌సైట్‌లో
- చివరితేదీ: మే 20
- వెబ్‌సైట్: https://cmss.gov.in

ఆన్‌లైన్‌లో స్టడీ మెటీరియల్

పోటీ పరీక్షల ప్రత్యేకం

- గ్రూప్స్: కరెంట్ అఫైర్స్, టెట్: సైకాలజీ కోసం పై క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.

రక్షిత కౌలుదార్ల హక్కుల చట్టం ఎప్పుడు అమలు చేశారు?

తెలంగాణ ఉద్యమం - రాష్ట్ర ఆవిర్భావం - 1

1. జతపరచండి.
1) గ్రంథాలయోద్యమ పిత — ఎ. బి.ఎస్. వెంకట్రావ్
2) హైదరాబాద్ స్టేట్ కాంగ్రెస్ స్థాపకుడు — బి. మాడపాటి హనుమంతరావు
3) తెలంగాణ వైతాళిక పిత — సి. స్వామి రామానంద తీర్థ
4) హైదరాబాద్ అంబేద్కర్ — డి. కొమర్రాజు వెంకటలక్ష్మణరావు
ఎ) 1–ఎ, 2–బి, 3–సి, 4–డి
బి) 1–డి, 2–సి, 3–బి, 4–ఎ
సి) 1–సి, 2–డి, 3–ఎ, 4–బి
డి) 1–బి, 2–ఎ, 3–డి, 4–సి

2. జతపరచండి.
1. పెద్దమనుషుల ఒప్పందం — ఎ. 1956, ఫిబ్రవరి 20
2. ఆంధ్ర రాష్ట్రం — బి. 1953, అక్టోబర్ 1
3. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం — సి. 1956, నవంబర్ 1
4. తెలంగాణ విమోచన దినోత్సవం — డి. 1948, సెప్టెంబర్ 17
ఎ) 1–ఎ, 2–బి, 3–సి, 4–డి
బి) 1–బి, 2–సి, 3–డి, 4–ఎ
సి) 1–సి, 2–డి, 3–ఎ, 4–బి
డి) 1–డి, 2–సి, 3–బి, 4–ఎ

3. జతపరచండి.
1. రాష్ట్రాల పునర్ వ్యవస్థీకరణ కమిషన్ — ఎ. 1953–1955
2. వాంఛూ కమిటీ — బి. 1949
3. జేవీపీ కమిటీ — సి. 1948
4. ఎస్ కే ధార్ కమిటీ — డి. 1953
ఎ) 1–ఎ, 2–డి, 3–బి, 4–సి
బి) 1–ఎ, 2–బి, 3–డి, 4–సి
సి) 1–బి, 2–సి, 3–డి, 4–ఎ
డి) 1–డి, 2–బి, 3–సి, 4–ఎ

4. జతపరచండి.
1. తెలంగాణ సాధన సమితి — ఎ. ఆకుల భూమయ్య
2. తెలంగాణ ప్రజాసమితి — బి. దేవేందర్ గౌడ్
3. తెలంగాణ జనసభ — సి. ఆలె నరేంద్ర
4. నవ తెలంగాణ పార్టీ — డి. టీ.ఎన్. సదాలక్ష్మి
ఎ) 1–బి, 2–ఎ, 3–సి, 4–డి
బి) 1–డి, 2–బి, 3–ఎ, 4–సి
సి) 1–సి, 2–డి, 3–ఎ, 4–బి
డి) 1–ఎ, 2–సి, 3–బి, 4–డి

5. జతపరచండి.
1. హైదరాబాద్ స్టేట్ కాంగ్రెస్ స్థాపన — ఎ. 1950
2. జాగీర్దార్ వ్యవస్థ రద్దు — బి. 1953
3. రక్షిత కౌలుదార్ల హక్కుల చట్టం అమలు — సి. 1938
4. మొదటి రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ కమిషన్ నియామకం — డి. 1949
ఎ) 1–బి, 2–ఎ, 3–సి, 4–డి
బి) 1–సి, 2–ఎ, 3–డి, 4–బి
సి) 1–సి, 2–డి, 3–ఎ, 4–బి
డి) 1–బి, 2–సి, 3–ఎ, 4–డి

6. జతపరచండి.
1. ఆసిఫ్–ఉల్–అక్బర్ — ఎ. అంజద్ అలీ
2. సఫీర్–ఎ–దక్కన్ — బి. ఎన్ నారాయణ రావ్
3. ముషీర్–ఎ–దక్కన్ — సి. షోయబుల్లాఖాన్
4. ఇమ్రోజ్ — డి. పండిట్ కిషన్ రావ్
ఎ) 1–బి, 2–ఎ, 3–డి, 4–సి
బి) 1–ఎ, 2–బి, 3–సి, 4–డి
సి) 1–బి, 2–సి, 3–డి, 4–ఎ
డి) 1–సి, 2–డి, 3–ఎ, 4–బి

7. జతపరచండి.
1. జీవనయానం — ఎ. కాళోజీ నారాయణ రావు
2. ఏడుపాయలు — బి. నందిని సిధారెడ్డి
3. ముంగిలి — సి. దాశరథి రంగాచార్యులు
4. నా గొడవ — డి. సుంకిరెడ్డి నారాయణ రెడ్డి
ఎ) 1–ఎ, 2–బి, 3–సి, 4–డి
బి) 1–సి, 2–బి, 3–డి, 4–ఎ
సి) 1–సి, 2–బి, 3–ఎ, 4–డి
డి) 1–బి, 2–సి, 3–డి, 4–ఎ

8. జతపరచండి.
1. నీలగిరి సంచిక — ఎ. సురవరం ప్రతాపరెడ్డి
2. గోల్కొండ కవుల సంచిక — బి. పున్న అంజయ్య
3. గంగు — సి. దాశరథి రంగాచార్యులు
4. జనపదం — డి. వట్టికోట ఆళ్వారు స్వామి
ఎ) 1–డి, 2–ఎ, 3–బి, 4–సి
బి) 1–సి, 2–డి, 3–ఎ, 4–బి
సి) 1–బి, 2–ఎ, 3–డి, 4–సి
డి) 1–ఎ, 2–బి, 3–సి, 4–డి

9. జతపరచండి.
1. కేంద్ర మంత్రివర్గం నుంచి కేసీఆర్ రాజీనామా — ఎ. 2010, డిసెంబర్ 30
2. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టాన్ని రాజ్యసభ ఆమోదించింది — బి. 2014, ఫిబ్రవరి 20
3. శ్రీకృష్ణ కమిటీ తన రిపోర్టును సమర్పించింది — సి. 2009, డిసెంబర్ 9
4. హోం శాఖ మంత్రి చిదంబరం తెలంగాణ ఏర్పాటు దిశగా ప్రకటన — డి. 2006, సెప్టెంబర్ 12
ఎ) 1–సి, 2–బి, 3–ఎ, 4–డి
బి) 1–డి, 2–బి, 3–ఎ, 4–సి
సి) 1–బి, 2–ఎ, 3–సి, 4–డి
డి) 1–ఎ, 2–బి, 3–డి, 4–సి

10. జతపరచండి.
1. తెలంగాణ విమోచనోద్యమం — ఎ. రావి నారాయణ రెడ్డి
2. తుపాకీ రాజ్యం — బి. ఎన్ వేణుగోపాల్
3. తెలంగాణ నగ్న స్వరూపం — సి. వరవరరావు
4. తెలంగాణ నుంచి తెలంగాణ వరకు — డి. కే ఎల్ ఎన్ రావు
ఎ) 1–ఎ, 2–బి, 3–సి, 4–డి
బి) 1–బి, 2–సి, 3–డి, 4–ఎ
సి) 1–డి, 2–సి, 3–బి, 4–ఎ
డి) 1–సి, 2–డి, 3–ఎ, 4–బి

11. జతపరచండి.
1. భావ సమైక్యతా ప్రజా సంఘటన — ఎ. అచ్యుత రెడ్డి
2. తెలంగాణ ప్రజా సమితి — బి. ఈశ్వరీబాయి
3. రిపబ్లికన్ పార్టీ — సి. టీ మదన్ మోహన్
4. తెలంగాణ ఉద్యమ సమన్వయ సంఘం — డి. రామానంద తీర్థ
ఎ) 1–ఎ, 2–సి, 3–బి, 4–డి
బి) 1–డి, 2–బి, 3–ఎ, 4–సి
సి) 1–ఎ, 2–బి, 3–సి, 4–డి
డి) 1–డి, 2–సి, 3–బి, 4–ఎ

12. జతపరచండి.
1. ఖమ్మంలో అన్నాబత్తుల రవీంద్రనాథ్ ఆమరణ నిరాహార దీక్ష — ఎ. 10–01–1969
2. పాల్వంచలో పోటు కృష్ణమూర్తి — బి. 08–01–1969
3. హైదరాబాద్ రెడ్డి హాస్టల్‌లో జరిగిన తెలంగాణ కన్వెన్షన్ — సి. 25–03–1969
4. తెలంగాణ ప్రజాసమితి ఆవిర్భావం — డి. 08–03–1969
ఎ) 1–ఎ, 2–బి, 3–సి, 4–డి
బి) 1–బి, 2–ఎ, 3–సి, 4–డి
సి) 1–బి, 2–ఎ, 3–డి, 4–సి
డి) 1–సి, 2–డి, 3–ఎ, 4–బి

13. జతపరచండి.
1. అమ్మా తెలంగాణమా.. — ఎ. అందెశ్రీ
2. పల్లె కన్నీరు పెడుతుందో.. — బి. జయరాజ్
3. జయజయహే తెలంగాణ.. — సి. గద్దర్
4. వానమ్మ వానమ్మ ఒక్కసారన్న.. — డి. గోరటి వెంకన్న
ఎ) 1–సి, 2–డి, 3–ఎ, 4–బి
బి) 1–డి, 2–సి, 3–ఎ, 4–బి
సి) 1–సి, 2–డి, 3–బి, 4–ఎ
డి) 1–డి, 2–సి, 3–బి, 4–ఎ

14. జతపరచండి.
1. రైతు గ్రంథాలయం — ఎ. రావి నారాయణ రెడ్డి
2. ఆది – హిందూ లైబ్రరీ — బి. బీ ఎస్ వెంకట్రావ్
3. గాంధీ గ్రంథాలయం — సి. బండారు నాగభూషణ రావు
4. ఆర్మూర్ సంచార గ్రంథాలయం — డి. టీ కే బాలయ్య
5. సార్వజనిక గ్రంథాలయం — ఇ. ముదిగొండ శంకరాచార్యులు
ఎ) 1–ఎ, 2–బి, 3–సి, 4–డి, 5–ఇ
బి) 1–బి, 2–సి, 3–ఎ, 4–డి, 5–ఇ
సి) 1–బి, 2–ఎ, 3–సి, 4–డి, 5–ఇ
డి) 1–ఎ, 2–బి, 3–డి, 4–సి, 5–ఇ

15. జతపరచండి.
1. భారత మహిళ సమాజం — ఎ. నడింపల్లి సుందరమ్మ
2. యువతి శరణాలయం — బి. యామిని పూర్ణతిలకం
3. ఆంధ్ర సోదరి సమాజం — సి. దుర్గాబాయి దేశముఖ్
4. ఆంధ్ర మహిళా సభ — డి. రావిచెట్టు లక్ష్మీనర్సమ్మ
ఎ) 1–ఎ, 2–బి, 3–సి, 4–డి
బి) 1–డి, 2–బి, 3–సి, 4–ఎ
సి) 1–డి, 2–బి, 3–ఎ, 4–సి
డి) 1–డి, 2–సి, 3–ఎ, 4–బి

16. జతపరచండి.
1. తెలంగాణ ప్రజాసమితి — ఎ. మదన్ మోహన్
2. తెలంగాణ ప్రాంతీయ సమితి — బి. కే ఆర్ ఆమోస్
3. జన నాట్యమండలి — సి. కొలిశెట్టి రామదాసు
4. తెలంగాణ ప్రజాపరిషత్ — డి. గద్దర్
ఎ) 1–ఎ, 2–సి, 3–డి, 4–బి
బి) 1–సి, 2–డి, 3–బి, 4–ఎ
సి) 1–బి, 2–డి, 3–ఎ, 4–డి
డి) 1–సి, 2–ఎ, 3–డి, 4–బి

17. జతపరచండి.
1. తెలంగాణ చైతన్య వేదిక — ఎ. నల్లగొండ
2. తెలంగాణ ఉద్యమ వేదిక — బి. రంగారెడ్డి
3. తెలంగాణ పోరాట వేదిక — సి. మెదక్
4. తెలంగాణ ప్రజావేదిక — డి. మహబూబ్ నగర్
ఎ) 1–సి, 2–డి, 3–ఎ, 4–బి
బి) 1–సి, 2–డి, 3–బి, 4–ఎ
సి) 1–బి, 2–డి, 3–ఎ, 4–సి
డి) 1–సి, 2–ఎ, 3–డి, 4–బి

18. జతపరచండి – జాయింట్ యాక్షన్ కమిటీ నిరసనలు
1. మిలియన్ మార్చి — ఎ. 2011, మార్చి 1
2. పల్లె పల్లె పట్టాల పైకి — బి. 2011, మార్చి 10
3. తెలంగాణ మార్చి — సి. 2012, సెప్టెంబర్ 30
4. సడక్ బంద్ — డి. 2013, మార్చి 21
ఎ) 1–బి, 2–ఎ, 3–సి, 4–డి
బి) 1–సి, 2–డి, 3–బి, 4–ఎ
సి) 1–బి, 2–డి, 3–ఎ, 4–సి
డి) 1–సి, 2–ఎ, 3–డి, 4–బి

19. జతపరచండి – భువనగిరి సభ – మేధావుల ప్రసంగాలు
1. భాషా సంస్కృతి — ఎ. ప్రొ. శ్రీనివాస్
2. రిజర్వేషన్లు — బి. నందిని సిధారెడ్డి
3. విద్యా, వైద్య రంగం — సి. డా. ముత్తయ్య
4. వలసీకరణ, ఉద్యోగాలు — డి. ప్రొ. జయశంకర్ సార్
ఎ) 1–సి, 2–డి, 3–ఎ, 4–బి
బి) 1–సి, 2–డి, 3–బి, 4–ఎ
సి) 1–బి, 2–డి, 3–ఎ, 4–సి
డి) 1–సి, 2–ఎ, 3–డి, 4–బి

20. జతపరచండి.

పాటలు	రచయితలు
1. తెలంగాణ రావాలి, నీళ్లులేని పల్లెలకు నీళ్లు కావాలి	ఎ. గూడ అంజయ్య
2. నా తల్లి తెలంగాణరా తిరగబడ్డ వీణరా	బి. అందెశ్రీ
3. ఊరు తెలంగాణ నా పేరు తెలంగాణ	సి. గద్దర్
4. నా తెలంగాణ.. నా తెలంగాణ నసుగన్న నా తల్లి.. నా తల్లి.. నా తెలంగాణ	డి. జయరాజ్

ఎ) 1–డి, 2–సి, 3–బి, 4–ఎ
బి) 1–సి, 2–డి, 3–బి, 4–ఎ
సి) 1–బి, 2–డి, 3–ఎ, 4–సి
డి) 1–సి, 2–ఎ, 3–డి, 4–బి

సమాధానాలు

1.బి	2.ఎ	3.ఎ	4.సి
5.సి	6.ఎ	7.బి	8.సి
9.బి	10.బి	11.డి	12.సి
13.ఎ	14.ఎ	15.సి	16.ఎ
17.ఎ	18.ఎ	19.సి	20.ఎ

డా.మంతెన రవికుమార్
విషయనిపుణులు
ఆలూర్,నిజామాబాద్